**GCG1-6-TE**

# శిష్యులనుగా చేయుడి: యేసు ప్రతీ క్రైస్తవునికిచ్చిన పిలుపు- కార్యక్రమం 6.

**అనౌన్సర్: దీనిలోని ముఖ్యమైన అంశం ఏమిటి?**

**యేసు క్రీస్తు అమెరికా, కెనడా, మధ్య అమెరికా, దక్షిణ అమెరికా, యూరపు, మధ్య ప్రాచ్యం, ఆఫ్రికా, ఆసియా, ఫిలిప్పీయన్సు, ఆస్ట్రేలియాలోని క్రైస్తవులు ముఖ్యంగా ఏంచెయ్యాలని కోరుతున్నాడు?**

**నాకు శిష్యులనుగా చేయుడని యేసు చెప్పెను. శిష్యులనగా ఎవరు? శిష్యులను ఎలా చెయ్యాలి?**

**దీనికి జవాబు చెప్పే అతిథి రబ్బీ గల్లాటి, మూడు వేల రెండొందల సభ్యులున్న చర్చికి పాస్టరు - నాలుగు ఉదయారాధనల సంఘం. ఈయన ఏడాదికి ఎనిమిది మందిని శిష్యులనుగా చేస్తున్నాడు. వారు వెళ్లి పలువురిని శిష్యులనుగా చేస్తున్నారు.**

**మీరు ఎన్నడూ ఎవర్నీ శిష్యులనుగా చేయకపోతే ఇప్పుడు చేయడం సాధ్యమేనా? తెలుసుకోవలసిన ఆచరణాత్మక అంశాలేమిటి?**

**ఈ అంశాలను నేటి జాస్ ఆంకేర్ బర్గ్ షో కార్యక్రమాన్ని తెలుసుకుంటారు.**

*****

**డా. జాస్ ఆంకర్ బర్గ్: : మా కార్యక్రమానికి ఆహ్వానిస్తున్నాము. క్రీస్తు యిచ్చిన మహా ఆజ్ఞను అనుసరించని వారి జీవితాలు ఎంతో భయంకరంగా మారుతాయి అనే అంశాన్ని నేడు మనం ఈ కార్యక్రమంలో చర్చించబోతున్నాము. నేటి మన అతిథిగా ఈ దేశంలో ప్రముఖ బైబిలు బోధకుడు రబ్బీ గల్లటీ మన అమ్మ్యకు**

వచ్చారు. రబ్బీ గత అంశాలను మరొకసారి చెప్పండి. మొదటిగా, క్రీస్తు మహా ఆజ్ఞ అనగా ఏమిటి? ప్రతి క్రైస్తవుడు ఏ పని చెయ్యాలని క్రీస్తు ఆజ్ఞ ఇచ్చాడు? ఎందుకు ఎందుకది ముఖ్యమైనది? ఆ తర్వాత క్రీస్తు ఆజ్ఞను ధిక్కరిస్తే వచ్చే విపరీత పరిణామాల్ని గురించి చర్చించబోతున్నాము. మొదటిగా, ఆజ్ఞ ఏమిటి?

**డా. రోబ్బీ గల్లాటే:** ఊ. యేసు లోకంలోకి వెళ్లి సర్వసృష్టిని శిష్యులను చేయమన్నాడు. శిష్యుడనగా ఇతరులకు బైబిలును ఎలా చదవాలో నేర్పించేవాడని, లేఖనాలను కంఠత పెట్టడం నేర్పించేవాడని, ప్రార్థించడం, విశ్వాసాన్ని ఇతరులతో పంచుకోవడం నేర్పిస్తాడని, విశ్వాస సూత్రాలను అర్ధంచేసుకోవడం నేర్పిస్తాడని తద్వారా ప్రజలు పరిశుద్ధాత్మని యొక్క శక్తిని అందుకొని తమ జీవితాల ద్వారా ఇతరుల్ని ప్రభావితం చేస్తారని ముందే చెప్పాము.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** : ఊ. ఇది నిజంగా చాలా ముఖ్యమైన అంశం. మన కార్యక్రమంను ప్రారంభిస్తుండగా యేసు క్రీస్తు ఇచ్చిన మహా ఆజ్ఞను పాటించనందువలన జరిగిన మహా విపత్తుకు సంబధించిన కథను మీరు చెప్పాలి. దాన్ని వివరించండి.

**డా. రోబ్బీ గల్లాటే:** Edmund Fitgerald ఒక భారీ నౌక. దాని పొడవు వెయ్యి అడుగులు. సముద్రంలో ఈ ఓడ Grand Rapids అనే స్థలానికి వెళుతున్నది. బ్రహ్మాండమైన ఈ ఓడ ముతక లోహాన్ని తీసుకుని సముద్రంలో ప్రయాణిస్తున్నది. కెనడా దేశపు సముద్రాలలోనుండి వచ్చిన తుఫాను మూలంగా 25-30 అడుగుల ఎత్తుకు అలలు లేస్తున్నాయి. దీని వెనుక మరొక ఓడ ఉంది. ఆ ఓడ వల్లనే ఈ కథ వెలుగులోకి వచ్చింది. Edmund Fitgerald తాము ఎలాంటి సమస్య లేకుండా సాగుతున్నామనే వార్తలను పంపిస్తున్నది. ఐతే వెనుకనున్న ఓడ దీనిపైకి దూకుతున్న అలలను గమనిస్తున్నది. బ్రహ్మాండమైన అలలు

ఓడపైకి వస్తున్నాయి. అలల లోనికి ఓడ దిగితున్నది . ఐనా Fitgerald ఏసమస్యా లేదని చెబుతూనే ఉన్నది. ఉన్నట్లుండి ఒక పెద్ద అల ప్రక్కకు పడదోసింది. అది మునిగిపోడానికి ముందు, మాకెలాంటి సమస్యా లేదు, పరిస్థితి బాగున్నదని చివరి సిగ్నల్ పంపించింది. పది సెకనుల తర్వాత, Fitgerald సముద్రంలో మునిగిపోగా దాన్లో ఉన్న ఇరవై ఏడుగురూ మరణించారు. ఒక నిమిషం రాడారులో కనిపించిన ఓడ క్షణంలో మాయమయిందని వెనుక వస్తున్న ఓడలోని కెప్టెన్ చెప్పాడు. ఒక్క నిమిషం రాడారులో ఉంది, తర్వాత కనిపించకుండా పోయింది.

నేడు లోకంలో యేసు క్రీస్తును విశ్వసించకుండా జీవిస్తున్న ప్రజలు ఇలాంటి పరిస్థితినే ఎదుర్కోవలసి వస్తుంది. మహా ఆజ్ఞను పాటించకుంటే వచ్చే ప్రమాదం అధికం, జాన్, అందుకే దీన్ని గురించి నేడు మనం తప్పకుండా చర్చించాలి.

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** : ఊ . నిజానికి, మానవాళి బైబిలుకు అనుగుణ్యంగా నడుచుకోవాల్సిన అంశాలున్నాయి. మానవాళి గురించి, రక్షణ గురించి బైబిలు చెబుతున్న మూడు సంగతులను మేము ఇక్కడ మా ప్రేక్షకుల కొరకు వివరించాము. బైబిలులో చెప్పబడిన ఈ మూడు సంగతులను వివరించండి.

**డా. రోబ్బి గల్లాటే:** ఊ. మానవుని పరిస్థితిని పరిశీలించబోతున్నాము. యేసు క్రీస్తు మహా ఆజ్ఞను అధ్యయనం చేయబోతున్నాము. వీటికి మధ్యలో రక్షణ గొలుసు గురించి ధ్యానించబోతున్నాము.

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** : మంచిది. మనవుని పరిస్థితితో ప్రారంభించండి.

**డా. రోబ్బి గల్లాటే:** మానవుని పరిస్థితి ఎంతో ఆసక్తికరంగా ఉన్నది. మొదట ప్రతికూలంగా కనిపించినా, తర్వాత అనుకూలమౌతుంది. మానవాళి ఇప్పుడే స్థితిలో ఉన్నదో మీకు చెప్పబోతున్నాను. మొదటిగా,

లోకంలో అందరికి దేవుని గురించిన అవగాహన ఉంటుంది. దీన్ని వాక్యమే దృవీకరిస్తుంది. రోమా పత్రిక 1:18 ఈ విధంగా చెబుతున్నది. "దుర్నీతిచేత సత్యమును అడ్డగించు మనుష్యులయొక్క సమస్త భక్తిహీనతమీదను, దుర్నీతిమీదను దేవుని కోపము పరలోకమునుండి బయలుపరచబడుచున్నది. దేవుని గూర్చి తెలియ శక్యమైనదేదో .... అది వారికి విశదపరచెను. ఆయన అదృశ్యలక్షణములు, అనగా ఆయన నిత్యశక్తియు దేవత్వమును, జగదుత్పత్తి మొదలుకొని సృష్టించబడిన వస్తువులను ఆలోచించుటవలన తేటపడుచున్నది గనుక వారు నిరుత్తరులై యున్నారు". కనుక పౌలు ఇలా చెబుతున్నాడు. అందరికీ దేవుని గురించిన అవగాహన ఉన్నది. కనుక వారు దేవుని ఎదుట నిలుచున్నప్పుడు, తమకు దేవుని గురించి తెలియదని కుంటి సాకులు చెప్పడం వీలుకాదు.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** : ఊ. కొంచం వెనక్కి వెల్దాం. ఆఫ్రికాకు వెళ్ళాను. ఇతియోపియాకు వెళ్లాను. అక్కడ మా గైడు, ప్రపంచం మొత్తంలో నాగరికత లేని పది ప్రాంతాలలో ఇది ఒకటని మాకు వివరించి చెప్పాడు. ఇది మారు మూల ప్రాంతం. నేను కొందరు ప్రజల ముందుకు వెళ్లి సువార్తను బోధించాలి. ఇలాంటి ప్రజలకు దేవుని గురించి ఎలా చెప్పాలా అని ఆలోచించ సాగాను, ఈ వచనాన్ని తీసుకుని "సృష్ట్యాదినుండి,పైన మనకొక దేవుడున్నాడని మీరు గుర్తిస్తున్నారా" అని వారిని అడిగాను. గుర్తిస్తున్నామని అందరూ తమ తలలను ఆడించారు వెలుపల ఉన్న నాగరిక లోకంతో ఎలాంటి సంబంధము లేని ఈ ఇతియోపియా వాసులు, దేవుని సృష్టికార్యాన్ని పరిశీలించిన వ్యక్తి ఒకరు పైన ఉన్నారని గుర్తించారనే సంగతిని నేను గ్రహించగలిగాను. కనుక, దేవుని గురించిన అవగాహన వారి మనసుల్లో ఉన్నది. ఏపని చేయడం మంచిది, ఏది చెడ్డది అని వారు స్వయంగా తెలుసుకోగాలుగుతున్నారు.

డా. రోబ్బీ గల్లాటే: ఔను, అందరికీ దేవుని గురించి తెలుసు రెండవదిగా, లోకంలో నీతిమంతులనే వారెవ్వరు లేరు. మీరు నామాట నమ్మాల్సిన పనిలేదుపౌలు మాటను నమ్మండి. రోమా 3:10. "నీతిమంతుడు లేడు, ఒక్కడును లేడు, గ్రహించువాడెవడును లేడు దేవుని వెదకువాడెవడును లేడు". దీని సారాంశం, నీతిమంతుడెవ్వడును లేదనేదే. తర్వాత మంచి వారెవ్వరు లేరని చెప్పాడు. మేలు చేయువాడు లేడు. ఒక్కడైనను లేడు. దీనిని మనం తెలుసుకోవాలి. పౌలు ఈ అంశాన్ని రోమా 3:23లో నొక్కి చెబుతున్నాడు. అందరం పాపంచేసి దేవుని మహిమను పొందలేక పోవుచున్నారు. "అందరు" అనగా లోకంలో ఉన్న ప్రతి ఒక్కరు. ఈ లోకంలోని ప్రతి ఒక్కరు పాపం చేశారు.

డా. జాస్ ఆంకర్ బర్గ్: : ఊ. సాధారణంగా, నేను ప్రజలతో మాట్లాడినప్పుడు. ఈ వచనాన్ని చూపించి, అందరు పాపం చేసి దేవుడనుగ్రహించు మహిమను పొందలేకపోతున్నారంటే, దాన్లో మీరు నేను ఉన్నామా అని అడుగుతుంటారు.

డా. రోబ్బీ గల్లాటే: ఉన్నాము.

డా. జాస్ ఆంకర్ బర్గ్: : ఉన్నాము. అనేదే ఈ ప్రశ్నకు జవాబు. అందరం పాపులమే దీన్ని ప్రజలు సరిగా చేసుకోలేకున్నారు. అందరం పాపం చేశాం గనుక మనకేమీ సమస్యలేదంటారు. కాదు. అందరము పాపులము కనుక ఇది సమస్యే.

డా. రోబ్బీ గల్లాటే: ఔను. ఇది ఆదాము పాపమువలననే వచ్చింది. ఇదే ఆలోచనను పౌలు రోమా 5:12 లో కొనసాగించాడు. పౌలు ఏమంటున్నాడో వినండి. "ఒక మనుష్యునిద్వారా పాపమును పాపముద్వారా మరణమును లోకములో ఏలాగు ప్రవేశించెనో, ఆలాగుననే మనుష్యులందరు పాపము చేసినందున మరణము

అందారికిని సంప్రాప్తమాయెను". ఆదాము ఏదేనువనంలో పాపంచేసినందు వలన, దేవుడు, "ఈ తోటలోని ప్రతి ఫలమును నీవు నిరభ్యంతరముగా తినవచ్చు గాని, మంచి చెడ్డల తెలివినిచ్చు చెట్టుఫలములను తినకూడదు" అన్నాడు. అందరికీ ఆ కథ తెలుసు. ఆదాము హవ్వలు చెట్టువద్దకెల్లగా హవ్వ ఫలాన్ని ఆదాముకు ఇచ్చింది. ఆదాము దేవునికి విధేయుడైనందు వలన ఇప్పుడు పాపం లోకమంతటా వ్యాపించినది. మనం ఆదాములోనుండి వచ్చాం గనుక ఈ "పాపపు వైరెస్" మనలోకి వచ్చింది.

ఉదాహరణ చెబుతున్నాను. తల్లి బిడ్డను కనినప్పుడు తల్లికి ఎయిడ్స్ ఉన్నట్లయితే, అ తల్లి గర్భంలోంచి వచ్చిన బిడ్డకు కూడా ఎయిడ్స్ వ్యాధి సంక్రమిస్తుంది. బిడ్డకు ఇక్కడ ఎంచుకునే అవకాశం లేదు. ఐతే, బిడ్డ ఒక పని చెయ్యవచ్చు. తనకు ఈ వ్యాధిని తగిలించిందని తల్లిపైన మండిపడవచ్చు. దాన్ని బట్టి ఫిర్యాదుచేయవచ్చు. వ్యాధి రాలేదనవచ్చు. వ్యాధి తనకు సంక్రమించలేదనవచ్చు. నిజమేమిటంటే, బిడ్డకు ఎయిడ్స్ వ్యాధి సంక్రమించింది. ఐతే ఎయిడ్స్ కన్నా మరింత భయంకరమైనది మనకు వచ్చింది. నిజానికి, మనకు మరణంతో ఎయిడ్స్ అంతమవుతుంది. పాపం నిత్యకాలముంటుంది. ఆదామును గమనిస్తే అతడు శారీరకంగా కాక ఆత్మీయంగా పాపంతో మరణించాడు.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** : ఊ ఇక్కడ మనం ప్రధమ పాపాన్ని గురించి చర్చిస్తున్నాము. నిజమేమిటంటే, ఆదాము హవ్వల మూలంగా, పాపం వైపు మొగ్గుచూపే మనస్తత్వంలోనే మనమందరం ఈ లోకంలో జన్మించాము. దానిని మనం వదలకుండా ఉన్నాము. అందరం పాపం చెయ్యాలని నిర్ణయించుకున్నాం. ఔను. మనం పాపులము. మీకీ అనుభవమున్నది. రెండేళ్ళ వయసున్న మీ కుమారుని గురించిన చక్కని ఉదాహరణ ఉన్నది. దాన్ని గురించి చెప్పండి.

డా. రోబ్బి గల్లాటే: ఊ నా కుమారుడు Rigకు రెండేళ్ళు. రెండేళ్ళ వయసు భయంకరమని ఊరికే చెప్పలేదు. తప్పు చేయమని వాళ్లకు చెప్పాల్సిన పనిలేదు. నిజానికి, తప్పు చేయమని Rigకు చెప్పాల్సిన పన్లేదు. తప్పు చేయడం అతని స్వభావం. ఇప్పుడు అన్నిటికీ 'NO' అంటున్నాడు. Rig భోజనంలో నీకు కోడి కూర పెట్టినా? అని మేమడుగుతాము, 'NO'. Rig భోజనం బల్లపైనుండి దిగు 'NO'. Rig కుర్చీపైనుండి దిగు 'NO'. Rig నీకు అమ్మంటే ప్రేమ కదా? 'NO'. నీకు నాన్నంటే ప్రేమేనా అని వాడిని అడిగాను. అడగడం నా వెర్రితనం వాణ్ణి ఏమడిగినా 'NO' అనే చెబుతాడు. అవిధేయతను బిడ్డలకు నేర్పాల్సిన పనిలేదు. దావీదుకీ సంగతి తెలుసు. కీర్తనలు 51:5 లో "నేను పాపములో పుట్టినవాడను పాపములోనే నా తల్లి నన్ను గర్భమున ధరించెను" అన్నాడు. పాపము వలననే తాను ఈ లోకంలోకి వచ్చాననే ఆలోచనను దావీదు పూర్తిగా అర్థం చేసుకున్నాడు.

డా. జాస్ ఆంకర్ బర్గ్: : మీ బిడ్డల్ని మాత్రమే కాదు, మనం వార్తాపత్రికలను జగ్రత్తగా చదివితే టెలివిజనులో వచ్చే వార్తల్ని చూస్తే చాలు. రాత్రిళ్ళు వచ్చే వార్తల్ని మన సమాజం దైవాజ్ఞల్ని ధిక్కరించే ప్రజలతో నిండి ఉందని మీరు తెలుసుకోగలరు. ఇది సమాజాన్ని బాధిస్తుంది. ఇది మనలను బాధిస్తున్నది. మరొక విచారకరమైన ప్రతిఫలితమేమంటే మన తిరుగుబాటుకు తప్పక శిక్షను భావించాలి. ఔను అదేమిటో చెప్పండి.

డా. రోబ్బి గల్లాటే: ఊ పౌలు ఈ సంగతిని రోమా పత్రికలో చెప్పాడు. తర్వాత మరల ఇదే సంగతిని ఎఫెసీ 2లో చెబుతున్నాడు. దీన్ని మీకు చదివి వినిపిస్తాను. జాస్ .. మొదటి వచనంలో పౌలు ఏమన్నాడో చూడండి, "మీ అపరాధములచేతను, పాపములచేతను మీరు చచ్చినవారై యుండగా", ఆ తరువాత మనము వాయు

మండల సంబంధమైన అధిపతిని అనుసరించి, ప్రపంచ ధర్మం చొప్పున నడుస్తున్నామన్నాడు. తరువాత మూడవ వచనంలో ఒక అద్భుతమైన సంగతిని చెప్పాడు. "... మనమందరమును శరీరముయొక్కయు మనస్సుయొక్కయు కోరికలను నెరవేర్చుకొనుచు మన శరీరాశలను అనుసరించి మునుపు ప్రవర్తించుచు, కడమ వారివలెనే స్వభావసిద్ధముగా దైవోగ్రతకు పాత్రులమైయుంటిమి".

పాస్టరు మీరెందుకు ఉగ్రతను గురించి చెబుతున్నారు. ఈ లోకంలో జీవిస్తుండగా దైవోగ్రతను గురించి మనం సాధారణంగా మాట్లాడం. దేవుడు ప్రేమామయుడని, దయామయుడని, సహనశీలుడని చెబుతుంటాం. ఆ గుణాల్నిబట్టి దేవునికి స్తోత్రం. ఐతే బైబిలులో దైవోగ్రతకూడా ఉన్నది. పలువురు దీన్ని గురించి ఆలోచించారు. మనం ఉగ్రత గురించి మాట్లాడకపోవటానికి కారణమేమంటే పాపాన్ని మనం పెద్దగా పట్టించుకోము. పాతనిబంధనలో దైవోగ్రత 20 వేర్వేరు మాటలలో చెప్పబడి ఉన్నది. ఆరొందల వాక్యబాగాలలో దీన్ని గురించి వ్రాయబడి ఉన్నది మనం పాపం చేస్తే తప్పక ఫలితముంటుందని దీనివలన మనం గ్రహించాలి.

డా. జాన్ ఆంకర్ బర్గ్: : రబ్బీ దైవోగ్రత అనే ఈ మాటను ప్రజలు అర్థం చేసుకోలేకున్నారు. దీన్ని ఒక్కక్షణం ఆలోచించి చూడండి. మంచి, చెడులు దేవుడు ప్రమాణాలను నిర్ణయించినట్లైతే, మనంలోకంలో ఏదైనా తప్పు చేసినప్పుడు ఆయన తన ప్రమాణాన్ని మార్చడు. ఆయన తనను తాను మార్చుకోడు. ఆయన పాపానికి వ్యతిరేకి పాపం ఆయన ప్రమాణాన్ని వ్యతిరేకిస్తుంది. ఆయన ఆయన ఎవరై యున్నాడో అలాకాక మరొకరిలా మారడు. నిజమేమిటంటే, ఆయన తన నీతి ప్రమాణాన్ని బట్టి, మన పాపములు మరొక వ్యక్తిపైన మోపబడేలా చేశాడు.

విరామం తర్వాత మనం ఈ అంశాన్ని గురించే మాట్లాడబోతున్నాము. మనం పాపులుగా , విరోధులుగా తిరగ బడుతున్నప్పుడు కూడా దేవుడు ప్రేమించడమే శుభవార్త. ప్రజలెలాంటి తప్పులు చేసినప్పటికీ ఈ లోకంలో

పలువురు ప్రజలు, మానభంగాలు, హత్యలు చేస్తున్నారు. మాదకద్రవ్యసేవనం, విడాకులు తీసుకుంటున్నారు. ప్రజల జీవితాల్లో వస్తున్న అనేక సమస్యలవలన వారెంతో కృంగిపోతున్నారు. ఎంతో బాధపడుతున్నారు దేవుడు వారిని ప్రేమిస్తానంటున్నాడు. దాన్ని నిరూపిస్తూ తన కుమారుణ్ణి పంపించిన సంగతిని మనం చర్చించబోతున్నాం. మనకు రక్షణ కలగడానికి మనకు రావాల్సిన శిక్షను యేసు క్రీస్తుపైన మోపి, దేవునితో మన సంబంధాన్ని మరల స్థిరపరచాడు. ఇదే మనకు శుభవార్త. ఈ శుభవార్తను తెలుసుకుని ఇతరులకు చెప్పాలనేదే యేసు క్రీస్తు ఇచ్చిన మహా ఆజ్ఞ. విరామం తరువాత వచ్చి దీన్ని గురించి లోతుగా చర్చించబోతున్నాం. చూస్తూనే ఉండండి.

*****

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** : మంచిది మేము మళ్లీ వచ్చాం. ఇప్పుడు మనం రబ్బీ గల్లాటితో మాట్లాడుతున్నాం. ఈ ప్రోగ్రాంలో క్రీస్తు మహా ఆజ్ఞను గురించి చర్చిస్తున్నాము. ప్రస్తుతం లోకంలో ఏడు బిలియనుల ప్రజలు ఉన్నారు. వాళ్లలో నాలుగున్నర బిలియనుల ప్రజలకు యేసు రక్షకుడని తెలియదు. వీళ్లందరినీ అందుకోడానికి యేసుకు ప్రణాళిక ఉన్నది. దాని పేరే క్రీస్తు మహా ఆజ్ఞ. దీన్ని గురించే మనం మాట్లాడుతున్నాం. యేసు క్రీస్తు ఇచ్చిన మహా ఆజ్ఞను పాటించక పోతే, దానిని అనుసరించకపోతే వచ్చే విపరీత పరిస్థితులను గూర్చి నేడు చర్చించబోతున్నాము. ఐతే ఈ రోజు ముఖ్యంగా మానవాళి జీవిత పరిస్థితుల్ని గురించి చర్చించబోతున్నాము. యోహాను 3:16 లో ఉన్న వచనం మనవుని పరిస్థితిని గురించి చెబుతున్న అంశాల్ని నేడు పరిశీలించిబోతున్నాం.

డా. రోబ్బి గల్లాటే:   క్రీస్తు యిచ్చిన మహా ఆజ్ఞ కొనసాగించ బడడాన్ని యోహాను 3:16 లో చూడగలము, "దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను" - మొత్తం లోకాన్ని - "కాగా ఆయన తన అద్వితీయ కుమారునిగా పుట్టిన - ఏకైక కుమారుడైన యేసు క్రీస్తు ప్రభువునందు- వానియందు  విశ్వాసముంచు ప్రతివాడును నశింపక నిత్యజీవము పొందునట్లు ఆయనను అనుగ్రహించెను". యేసు క్రీస్తుతో రక్షణ సంబంధములోనికి రావడానికి పశ్చాత్తాపం, విశ్వాసాలు ఎంతో  ముఖ్యమైనవనే సంగతిని గురించి మనం గతంలో చర్చించాము, క్రీస్తు ఇచ్చిన మహా ఆజ్ఞను నెరవేర్చే విషయంలో మన మనసుల్లో కొన్ని అనుమానాలున్నాయని పౌలుకు తెలుసు. కనుక రక్షణ గొలుసును మీకివ్వబోతున్నానని పౌలు చెప్పాడు.

దీనిని రోమా 10:13-17ఈ గొలుసును చూస్తాం, నేనది చదివి వినిపిస్తాను. మీరీ గొలుసును గమనించాలి. పదమూడవ వచనం. ".. ప్రభువు నామమునుబట్టి ప్రార్థన చేయువాడెవడో వాడు రక్షించబడును. వారు విశ్వసింపనివానికి ఎట్లు ప్రార్థన చేయుదురు? విననివానిని ఎట్లు విశ్వసించుదురు? ప్రాకటించు వాడు లేకుండ వారెట్లు విందురు? ప్రకటించువారు పంపబడని యెడల ఎట్లు ప్రకటించుదురు? ఇందు విషయమై - ఉత్తమమైనవాటినిగూర్చిన సువార్త ప్రకటించువారి పాదములెంతో సుందరమైనవి, అని వ్రాయబడి యున్నది". ఇది ఎన్నడు తెగని రక్షణ సంబంధమైన గొలుసు ఇది. ఈ గొలుసులో ఒక బలహీనమైన లింకు ఉన్నది. ఇదేమిటనే సంగతి మీకు చెబుతాను.

మొదటి అంశం: వాగ్దానమేమంటే, "ప్రభువు నామమున ప్రార్థన చేయువాడు రక్షించబడును". ప్రసంగాల్ని వినడంకంటే, ఇది కొన్నమ్ పేరుగా ఉంటుంది, జాస్. సిద్ధాంతాన్ని అర్థం చేసుకోవడం కంటే ఇది మించిన అంశం. ఇక్కడ మన జీవితంలోకి దేవుని పిలుపు రావాలి. ఇది రెండు భాగాలుగా ఉంటుంది. మొదటిది, యేసు క్రీస్తు ద్వారా మాత్రమే పరలోకం వెళ్లగలమనే స్థాయికి మనం చేరుకోవాలి. అపొస్తలుల కార్యములు 4:12, "మరి

ఎవనివలనను రక్షణ కలుగదు; ... ఆకాశము క్రింద మనుష్యులలో ఇయ్యబడిన మరి ఏ నామమున రక్షణ పొందలేము అనెను". యోహాను 14:6 యేసు చెప్పినది "నేనే మార్గమును, సత్యమును, జీవమును; నా ద్వారానే తప్ప యెవడును తండ్రి యొద్దకు రాడు".  యేసు ఒక్కడే మార్గమని మీరు తెలుసుకోవాలి. రెండవదిగా, ప్రభువు యెదుట ప్రార్థించాలి. పౌలు ఈ అంశాన్ని రెండు వచనాల ముందు దృవీకరించాడు. "యేసు  ప్రభువని నీ నోటితో ఒప్పుకుని, దేవుడు మృతులలోనుండి ఆయనను లేపెనని నీ హృదయములో విశ్వసించినయెడల, నీవు రక్షించబడుదువు". విశ్వాసంతో నీవు నీతిమంతునిగా తీర్చబడతావున్నాడు. మనం పిలుపును అర్థం చేసుకోవాలి.

ఇక రెండవ అంశం. మీరు విశ్వసించాలి. బోధించడానికి ముందు. క్రీస్తును విశ్వసించాలి. అనగా యేసు క్రీస్తును పూర్తిగా నమ్మాలి. గతంలో మనం దీనిని గురించి చర్చించాం. విశ్వసించాలంటే మీరు మొదట వినాలి. ఎవరో వచ్చి ఏదో ఒక అంశాన్ని ప్రజలకు ప్రకటించాలి. వాగ్దానాన్ని చెబుతున్నాను. విన్నట్లయితే విశ్వాసం కలుగుతుంది. మీరు విశ్వసించినప్పుడు, మీరు ప్రభువు ఎదుట ప్రార్థించ గలరు.

కొంచం వెనక్కు వెళ్లి చూద్దాం. మీరు వినవలెనంటే, ఎవరో ఒకరు బోధించాలి. జాగ్రత్తగా గమనించండి. ప్రజలు దీన్ని విని, "నేను పాస్టర్ను కాను. నేను బోధకుణ్ణి కాను. బోధించలేననవచ్చు. వాక్యం ఇక్కడ బోధకుల్ని గురించి చెప్పడం లేదు. క్రీస్తు సందేశాన్ని లోకంలోకి తీసుకెళ్లి దేవుడ్ని సువార్తను ప్రకటించే విశ్వాసుల్ని గురించి ఇక్కడ చెప్పబడింది. ఈ మాటలో ఒక చక్కని సత్యం ఉన్నది. రక్షణ పొందాలంటే ఏంచెయ్యాలో పౌలు చెబుతున్నాడు". ప్రజలు కెమెరాలవలనగాని, లైట్ల వలన గాని, భక్తి పాటల వలనను, నాటకాలు, నాటికలు టెలెవిజను వలనను, ఎన్నడు రక్షణ పొందలేరు. ప్రకటించబడిన సువార్తను ప్రజలు విని, ప్రభువు ఎదుట

ప్రార్ధన చేసినప్పుడు మాత్రమే వారికి  రక్షణ  లభిస్తుంది. పశ్చాత్తాప పది క్రీస్తు ప్రభువును సొంత రక్షకునిగా విశ్వసించడమనే అధికారయూథా క్రీస్తు సందేశాన్ని మునుపే వివరించాం.

మళ్ళీ కొంచం వెనక్కు వెళదాం. పంపించాం బడిన వారు సువార్త బోధిస్తారు, దేవుని చేత పంపించబడిన మనం సువార్త సందేశాన్ని తీసుకుని ప్రపంచమంతటా తిరుగుతూ సువార్త బోధించాలని మనకు ఆజ్ఞ ఇవ్వబడింది. ఐతే ఇక్కడొక ప్రశ్న, ప్రజల్ని ఎలా పంపాలి? ఇక్కడ యేసు చెప్పాడు, "కోత విస్తారముగా ఉన్నది గాని పనివారు కొద్దిమందియే". కొత్త యజమానుని తన కోతకు పనివారిని పొప్పేడుకొనుడి. ఇక్కడొక సంగతి - లోకంలోకి వెళ్లి సువార్త ప్రకటించమని యేసు ఎవర్నీ పిలువడు, పిలుపు నిచ్చేది దేవుడే.

ఇదే ఆ గొలుసు. ప్రజలు పంపించబడినప్పుడు వారు వెళ్లి సువార్త ప్రకటిస్తారు. ప్రకటిస్తారు. ప్రకటిస్తున్నప్పుడు ప్రజలు వింటారు. ప్రజలు వినినప్పుడు, వారు విశ్వసిస్తారు. ప్రజలు విశ్వసించినప్పుడు ప్రార్ధిస్తారు. వాగ్ధానమేమిటంటే, ప్రభువు నామమునుబట్టి ప్రార్ధించువాడు రక్షించబడును.

ఈ గొలుసులో తెగిపోయే కొక్కెం ఎక్కడ ఉన్నది? బలహీనమైన కొక్కం ఎక్కడ ఉన్నది? ఆకొక్కెం మనలోనే ఉన్నది. రక్షణ గొలుసులో మన ప్రమేయమే దీనిలోని బలహీనమైన కొక్కెం. ,మనం పని చెయ్యక పోవడమే ఆ కొక్కెం. మనం జీవితంలో క్రీస్తు ప్రభువు ఇచ్చిన ఆజ్ఞల్ని పాటించకపోవడమే ఆ బలహీనమైన కొక్కెం.

ఇదొక ప్రవాహం వంటిది. ఇఇ ప్రవాహంలో యేసు అపొస్తులులకు బోధించగా, వారు ఆ ప్రవాహాన్ని కొనసాగించి వారి అనుచరులకు సువార్త బోధించగా, ఆ ప్రవాహం అలాగే సాగిపోతూ నేడు మానవరకూ వచ్చింది. ఇక్కడ ఒక ప్రశ్న. మనం అందుకున్న ఈ సందేశాన్ని దీని తర్వాత మనం ఏమి చేయబోతున్నాం? దానిని అలాగే కొనసాగించి ఇతరుల తోటి పంచుకోబోతున్నామా?

డా. జాన్ ఆంకర్ బర్గ్: : ఊ. ఇక్కడ, యేసు క్రీస్తు జీవజాలా ఊటగా ప్రవహిస్తున్నట్లయితే, ఆ ఊట మొదట అపొస్తలులకు, తర్వాత క్రైస్తవులకు చేరింది. తర్వాత ఆ ఊట నా వద్దకు, నీవద్దకు చేరుతుంది. ఔను, మన ప్రేక్షకులలో క్రీస్తును విశ్వసించిన వారి వద్దకు చేరుకుంటుంది. ఔను, ప్రశ్న ఏమిటంటే, మనతో ఆగుతుందా? దానిని మనం ఇతరులకు ఎంచినందున మన ద్వారా అది ఇతరులకు చేరుతుందా? లేక ఇక్కడే ఆగిపోతుందా? ఇదే బలహీనమైన కొక్కెం.

డా. రోబ్బి గల్లాటే: క్రీస్తు సువార్తను ఎన్నడు వినని నిరపరాధియైన ఆఫ్రికావారి గతి ఏమిటని ప్రజలు నన్ను అడుగుతుంటారు? అతడు పరలోకం వెళ్తాడా? దీనికి జవాబు, ఔను, అతడు పరలోకం వెళ్తాడు. ఐతే ఇలాంటి వ్యక్తి ఆఫ్రికాలో లేనే లేడు. ఆఫ్రికాలో నిరపరాధులు లేనే లేరు. ఆఫ్రికాలో తప్పు చేయనివారు లేనే లేరు. చూడండి మంచి వాళ్ళు పరలోకానికి వెళ్లారు, రక్షింపబడిన వారే వెళతారు. చూడండి, యేసు క్రీస్తును నీ జీవితానికి రక్షకునిగా ఎంచుకోనందున నీవు నరకానికి వెళ్లవు. ఆయనను రక్షకునిగా అంగీకరించక పాపిగా ఉన్నందున నీవు నరకానికి వెళతావు.

మనకు ఈనాడు ఉన్న పరిస్థితికి మనకు ఉన్న అవకాశాలకు లోకమంతా సువార్తను ప్రకటించాలని మనకు ఉన్న సవాలుకు సంబంధించి నేను కనుగొన్న కొన్ని విభ్రాంతి కరమైన గణాంకాలను తెలుపుతున్నాను. వాటిని చదువుతాను. దక్షిణ బాప్టిస్టు కన్వెన్షను సర్వే అంతర్జాతీయ్య మిషను బోర్డు సంస్థ, నేడు ప్రపంచంలో ఏడు బిలియనుల ప్రజలు ఉన్నారని ఇటీవలి కాలంలో జరిపిన సర్వేలో ప్రకటించింది. వీళ్ళలో ముగ్గురిలో ఒకరు క్రైస్తవులమని చెప్పుకుంటున్నారు. ప్రతి ముగ్గురిలో ఇద్దరు నాస్తికులమంటున్నారు. నాస్తికులుగా ఉన్న ప్రతి ముగ్గురిలో ఒక్కరు యేసు క్రీస్తు నామాన్ని కూడ తాము ఎన్నడూ వినలేదని చెబుతున్నారు.

పశ్చిమ దేశాలు అధికంగా కలసి ఉన్న మొదటి గుంపును చూస్తే, ప్రపంచ ధనంలో 62 శాతం వీరి వద్దనే ఉన్నది. దాన్లో 97 శాతాన్ని తమకోసమే ఖర్చుపెట్టుకుంటారు. మిగిలిన 3 శాతాన్ని, దానధర్మాలకు, విరాళాలకు ఒక్క శాతాన్ని, క్రైస్తవ కార్యక్రమాలకు సువార్త సేవకు మిగిలిన రెండు శాతాన్ని ఖర్చుపెడుతున్నారు. క్రైస్తవ కార్యక్రమాలకు ఖర్చుపెట్టబడుతున్న మిగిలిన ఆ రెండు శాతంలో - 99.9 శాతం వారికోసమే వారి స్వంత దేశాలలో క్రైస్తవ కార్యక్రమాలకు ఖర్చుచేస్తున్నారు, మిగిలిన .1 శాతం క్రైస్తవ కార్యక్రమాలకోసం విదేశాలలో ఖర్చుపెట్టబడుతుండగా, సువార్తను విని ఉన్నను నమ్మని వారిపై .09 శాతం ఖర్చుపెట్టబడుతున్నాది. ముఖ్యాంశాన్ని వినండి. క్రీస్తును గురించి వినని 1.3 బిలియనుల ప్రజలపై .01 శాతం మాత్రమే ఖర్చుపెడుతున్నారు.

క్రైగ్ బ్లోంబర్గ్ ఈ మాటను చెప్పాడు. 1990 పూర్వార్థంలో అమెరికనులు సంవత్సరానికి, విదేశాల్లో సువార్త సేవకంటే పువ్వుల్ని కోసేందుకు రెండింతలు ఖర్చుచేశారు. విదేశాల్లో సేవకంటే స్త్రీల దుస్తుల కొరకు రెండింతలు ఖర్చుచేశారు. ఒకటిన్నర రేట్లు వీడియో గేములుపైన ఖర్చుచేశారు. పిస్ బాల్ యంత్రాలపైన ఒకటిన్నర ఖర్చు - ఇప్పుడెవరు దీన్ని ఆడుతున్నారు? పెంపుడు జంతువులపై ఐదురెట్లు , చూయింగు గమ్ముపైన దాదాపు ఒకటిన్నరరెట్లు గమనించండి. ఈత కొలనులకు ఈత దుస్తులకు దాదాపు సేవకంటే మూడురెట్లు ఖర్చు. మిఠాయిలపైన దాదాపు 27 రెట్లు ఖర్చు. శీతల పానియాలపై 20 శాతం ఖర్చుచేశారు. ఆహారానియమాలకు సంబంధించిన వస్తువులపై 17 రెట్లు ఖర్చు. ఆటల కార్యక్రామాల నిర్వహణకు 20 రెట్లు ఖర్చు. చట్టబద్ధమైన జూదం ఆడేందుకు విపరీతంగా పరిచర్యకంటే 140 రెట్లు ఖర్చుచేశారు.

జాన్, ఈ గణాంకాల నేందుకు తెలుపుతున్నానంటే, మనం క్రీస్తు ఇచ్చిన ఆజ్ఞను లెక్క చేయడం లేదని ఇది తెలుపుతున్నది. ధన సంపాదన ఇక్కడ ముఖ్యం కాదు. యేసు చెప్పిన మాటలు గుర్తుకొస్తున్నాయి. "మీ

ధనమెక్కడ ఉండునో, అక్కడ మీ హృదయముండును". మనం ప్రతి రోజు మనల్ని మనం ప్రశ్నించుకోవాలి. అందర్ని శిష్యుల్ని చేసేందుకు నేను ఏం చేస్తున్నానని ప్రశ్నించుకోవాలి.

Schindler's List సినిమా మీకు గుర్తున్నదనుకుంటాను. పెద్ద ఫాక్టరీని నడుపుతున్న వ్యాపారి కాథ. రెండవ ప్రపంచ యుద్ధ కాలంలో, అతడు యూదులకు తన ఫాక్టరీలో పనికి పెట్టుకునేవాడు. ఐతే అతడికి తెలియకుండానే చిత్రవధ శిబిరాలకు పంపించబడుతున్న యూదులను కాపాడుతున్నాడు. పలువురు యూదులు అతడి ఫాక్టరీలో ఉద్యోగాలు చేస్తూ ఉండగా, అనేక వందలమందిని అతడు కొని పనిలో పెట్టుకున్నాడు. తన డబ్బును ఉపయోగించి మనుష్యులను కొన్నాడు. ఆ సినిమా చివరిలో, "యుద్ధం ముగిసింది, మీరు ఈ ప్రజలను ఇక పంపించవచ్చు అని ఒకతను వచ్చి ఫాక్టరీలో ఉన్న Schindlerకు చెబుతాడు". అప్పటికి అతడు, పదకొండు వందల మందిని కాపాడాడు. ఒక వ్యక్తి అతడి వద్దకు వచ్చి, "గొప్ప పని చేశారు Mr. Schindler ఎందరినో రక్షించారు" అంటాడు. ఐతే ఇతడికి తృప్తి లేదు. ఇంకా అనేకుల్ని రక్షించి ఉండవచ్చు. తన కారువైపుకు చూసి "ఈ కారును అమ్మి ఇంకా అనేకుల్ని కొని ఉండవచ్చు" నాని చెప్పాడు. ఇఇ ఖరీదైన పెనాను అమ్మివేసి నేను ఇంకా అనేకులను కొని ఉండవచ్చు. నా వద్ద ఉన్న బంగారాన్ని అమ్మి పలువుర్ని కొని ఉండవచ్చు నన్నాడు. అతడి ఆలోచనా విధానం మారిపోయింది. తన వద్ద ఏమున్నదనేది కాదు, దాంతోటి ఎందర్ని కాపాడ గలమనేది ముఖ్యం. పలువుర్ని కాపాడి ఉండవచ్చని గ్రహించాడు.

మన యేసు క్రీస్తు ముందు నిల్చున్నప్పుడు, మరింత పరిచర్య చేయగలమని గ్రహిస్తాము. ప్రజలు యేసు క్రీస్తు ప్రభువును నమ్మక పోతే నిత్యా నరకానికి వెళతారని నిరూపించడానికి మేము ఈ సంగతులన్నిటినీ చెప్పడం లేదు. అది మా లక్ష్యంకాదు. దీనిని గురించి ఏం చేయబోతున్నారని ప్రశ్నించడమే ఇప్పుడు మా లక్ష్యం.

డా. జాన్ ఆంకర్ బర్గ్: : ఊ. ప్రజలారా! యేసు క్రీస్తు బోధలనే జీవపు ఊట యేసు వద్దనుండి అపొస్తలుల మూలంగా క్రైస్తవులవద్దకు వస్తున్నదని మీరు గ్రహించారు. సంఘ చెరిత్రలో ఈ జీవపు ఊట తరతరాలుగా ప్రవహించింది అంతంలో మన వద్దకు చేరుకున్నది. ఇది నీతోటి ఆగి పోతుందా? లేక నీవు ప్రభువు ఆజ్ఞకు విధేయుడవై ఈ జీవ ప్రవాహాన్ని స్నేహితుల వద్దకు ఇరుగు పొరుగు వారికి, దేవుడు తలుపులు తెరిచి అందించమన్న వారికి అందిస్తావా?

ఈ ధారావాహిక నిర్వహణ లోని ఉద్దేశం అదే, మీరు సంగతులను వినిన తరువాత, వీటిని అధ్యయనం చేసి మీ చుట్టూ ఉన్న స్నేహితులకు, ఉద్యోగస్తులంలో ఉన్న సహోద్యోగులు మీ పాఠశాలలో ఉన్న స్నేహితులకు, మీ పరిచయస్థులందరికీ చెబుతారని ఆశిస్తున్నాను. ఒకరితో మొదలెట్టండి. మీరు మొదట ఒక్క వ్యక్తికి మాత్రం క్రీస్తు సువార్తను ప్రకటించి ఆ తరువాత ప్రతి ఆరు నెలలకు సువార్తను మరొక వ్యక్తికి ప్రకటించుకుంటూ పోతే 18 ½ నెలల్లో లోకమంతా సువార్త ప్రకటించ బడుతుంది గణాంకాలు తెలుపుతున్నాయి. క్రైస్తవులు యేసు క్రీస్తు ప్రణాళిక యైన క్రీస్తు మహా ఆజ్ఞను తీవ్రంగా తీసుకోవాలి. అలా చేస్తారని ఆశిస్తున్నాను.

రబ్బీ, ఈరోజు మావద్దకు వచ్చి ఇన్ని సంగతులను చెప్పినందుకు కృతజ్ఞతలు. మీకు వందనాలు చెబుతున్నాను.

*****

**మా మరిన్ని టీవీ ప్రోగ్రామల్ని చూసేందుకు ఉచిత John Ankerberg Show App చెసుకొండి**

**"యేసు క్రీస్తును అంగీకరించడానికి ప్రార్థించు" @ JAshow.org ను**


**ద జాన్ ఆంకర్ బర్గ్ షో**

**పోస్ట్ బాక్స్ 8977**

**చట్టనూగా, TN 37414 అమెరికా.**

**మా వెబ్ సైట్: JAshow.org**